ప్రజాజ్యోతి
నిజామాబాద్
కామారెడ్డి
బుధవారం। 6 ఆగస్టు। 2025 పేజీలు 5

## నేడు పోచారం ప్రాజెక్ట్ నీటి విడుదల



నాగిరెడ్డిపేట్,ఆగష్టు5(ప్రజాజ్యోతి): ఖరీఫ్ పంటల సాగు కోసం నేడు పోచారం ప్రాజెక్టు ప్రధాన కాల్వ ద్వారా నీటిని విడుదల చేస్తున్నట్లు ఎల్లారెడ్డి నీటి పారుదల శాఖ డీఈ వెంకటేశ్వర్లు తెలిపారు.ప్రాజెక్టు పరిధిలోని సాగు భూముల కోసం ఆరుతడి పంటల సాగుకోసం నీటిని నీటి పారుదల శాఖ ఎస్ఈ మల్లెష్ విడుదల చేయనున్నట్లు డీఈ తెలిపారు.ప్రస్తుతం పోచారం ప్రాజెక్టులో పూర్తి నీటి సామర్థ్యం 1.820 టీ ఎంసీల నీటికిగాను 1.244 టీఎంసీల నీరు నిల్వ ఉందని,రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు.

# ఆకట్టుకున్న ఖేల్ ఖుద్

గాంధారి ఆగష్టు 5(ప్రజాజ్యోతి) గాంధారి మండలంలోని గుర్జల్ తాండలో శ్రావణమాసం సందర్భంగా గుర్జాల్ తాండ మరియు తిప్పారం తండా గ్రామస్తులు కలిసి మంగళవారం నాడు ఖేల్ ఖుద్ నృత్యాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, ఇది తమ పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారం అని, ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో ఈ ఆటను ఆడటం తమకు ఆనవాయితీ అని తెలిపారు. ఈ సంప్రదాయంలో మహిళలు కూడా ఉత్సాహంగా పాల్గొని లాభనా సాంప్రదాయ నృత్యాలు చేస్తారని వారు పేర్కొన్నారు. ఈ వేడుక నెల రోజుల పాటు కొనసాగుతుందని తెలిపారు. ఈ ఖేల్ ఖుద్ నృత్యం గ్రామస్తుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని గ్రామ పెద్దలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో రాతిరామ్ నాయక్, దశరత్ నాయక్, ప్రహ్లాద్ నాయక్, గంగారం నాయక్, పెల్య సాయిమాల్, సరిచంద్, బిషన్ నాయక్, గ్రామస్తులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.





## ఎక్కకుంట తండాలో ఉచిత వైద్య శిబిరం

గాంధారి ఆగస్టు 5(ప్రజాజ్యోతి) గాంధారి మండలంలోని మారుమూల గిరిజన గ్రామం అయిన ఎక్కకుంట తాండలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ముందస్తు ఆరోగ్య పరిరక్షణ చర్యలలో భాగంగా, గ్రామస్తులకు వారి ఇంటి వద్దకే అత్యవసర వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి డాక్టర్ మొహమ్మద్ ఇస్తియానాథ్, డాక్టర్ గౌతమి నేతృత్వం వహించి గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఇస్తియానాథ్ మాట్లాడుతూ, "ప్రస్తుత కాలంలో ప్రబలుతున్న వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించి, గ్రామస్తులకు మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల నిర్ధారణ పరీక్షలు చేశాము," అని తెలిపారు. డాక్టర్ గౌతమి మాట్లాడుతూ, "శిబిరానికి వచ్చిన వారిలో ఆరోగ్య సమస్యలు ఉన్నవారిని పరీక్షించడంతో పాటు, సుమారు 20 మందికి పచ్చ కామెర్ల పరీక్షలు కూడా నిర్వహించామని తెలిపారు. పరీక్షల అనంతరం అవసరమైన వారందరికీ మందులను ఉచితంగా పంపిణీ చేశాము," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ ఎల్లేశం, ఏఎన్ఎం జయసుధ, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, ఎంఎల్హెచ్‌పి సూపర్‌వైజర్, ఆశా వర్కర్లు, మరియు అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నాగిరెడ్డిపేట్ ఇన్‌చార్జి ఏపీఎంగా రాంనారాయణ గౌడ్ బాధ్యతల స్వీకరణ

నాగిరెడ్డిపేట్,ఆగస్టు5(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ ఇంచార్జి ఏపీఎంగా రాంనారాయణ గౌడ్ మంగళవారం మండల కేంద్రంలోని సమాఖ్య కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు.గతంలో ఇక్కడ పనిచేసిన ఏపీఎం జగదీష్ కుమార్ మద్నూర్ కు బదిలీ కావడంతో ఆయన స్థానంలో ఉన్నతాదికారులు ఎల్లారెడ్డి ఏపీఎంగా విధులు నిర్వహిస్తున్న రాంనారాయణ గౌడ్ కు అదనపు బాధ్యతలు అప్పగించడంతో మంగళవారం



బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్వాక్రా సంఘాల బలోపేతానికి కృషి చేస్తానని,ప్రభుత్వ సంక్షేమ పథకాలను డ్వాక్రా మహిళలకు వివరిస్తానని తెలిపారు. సంఘాలలో నగదు రికవరీ పై దృష్టి సారిస్తానని తెలిపారు.అనంతరం ఏపీఎంను మండల సమాఖ్య అధ్యక్షురాలు బెస్త శాంతతో పాటు సీసీలు,సిబ్బంది ఘనంగా సన్మానించారు.

## బాన్సువాడలో మహా సంస్కర్ అభియాన్

బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి ఆగస్టు 5. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు బాన్సువాడ పట్టణంలో మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తెలంగాణలో మార్పు రాలే బతుకులు మారలే సాధ్యం కానీ హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ గద్దినెక్కడం జరిగింది తీరా ఈరోజు ముఖ్యమంత్రి నన్ను కోసుకొని తిన్న డబ్బులు లేవు అనడం సిగ్గుచేటు గత ప్రభుత్వము ఈ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని చెప్పి హామీలు సాధ్యం కావని తెలిసి దొంగ హామీలు ఇస్తూ ఎలాగైనా అధికారం కావాలని దాహంతో అమలు సాధ్యం కానీ హామీలు ఇస్తూ



తెలంగాణ ప్రజలను మోసం చేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని భారతీయ జనతా పార్టీ మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా ఇంటింటికి తిరుగుతూ భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం చేసినటువంటి పథకాలను ప్రజలకు వివరించడం జరిగింది భారతీయ జనతా పార్టీ ఈ దేశం కోసం పేద ప్రజల అభ్యున్నతి కోసం పనిచేస్తుందని తెలంగాణలోనూ భారతీయ జనతా పార్టీ ప్రభుత్వాన్ని ఎన్నుకుంటే నిస్వార్థమైన ప్రజాసేవ జరుగుతుందని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు పైడిమల్ లక్ష్మీనారాయణ మాజీ అసెంబ్లీ కన్వీనర్ చీదరు సాయిలు.మండల ప్రధాన కార్యదర్శి చిరంజీవి అందే ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు చీకట్ల రాజు మండల ఉపాధ్యక్షులు గురుకుల అనిల్ కొండని గంగారం తోట శంకర్ గజ్జల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం పట్టివేత

గాంధారి ఆగస్టు 5(ప్రజాజ్యోతి) పేదలకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ముఠా గుట్టును గాంధారి పోలీసులు రట్టు చేశారు. మండలంలోని గౌరారం గ్రామంలో బొలెరో వాహనంలో తరలిస్తున్న 32 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకుని, వాహనాన్ని సీజ్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి ఒకరిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్.ఐ. ఆంజనేయులు వెల్లడించారు.వివరాల్లోకి వెళితే... ప్రభుత్వం పేదలకు అందిస్తున్న రేషన్ బియ్యాన్ని కొందరు అక్రమార్కులు తక్కువ ధరకు కొనుగోలు చేసి, ఇతర రాష్ట్రాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారన్న సమాచారంతో పోలీసులు నిఘా పెంచారు. ఈ క్రమంలో, గౌరారం గ్రామంలో %ూ 16ఖదీ%4583 నెంబర్ గల బొలెరో వాహనంలో రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నట్లు గుర్తించి, వాహనాన్ని అడ్డగించారు.తనిఖీ చేయగా వాహనంలో 32 క్వింటాళ్ల ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) బియ్యం ఉన్నట్లు తేలింది. వాహనాన్ని నడుపుతున్న కోటగిరి గ్రామానికి చెందిన మహమ్మద్ ఉమేర్ ను



పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణలో, బాన్సువాడ మండలం, తాడ్కోల్ గ్రామానికి చెందిన అందె మనోహర్ ఈ అక్రమ రవాణా వెనుక సూత్రధారి అని తేలింది. ఇతను చుట్టుపక్కల గ్రామాల నుండి రేషన్ బియ్యాన్ని సేకరించి, ఉమేర్ ద్వారా ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మనోహర్ ను కూడా అదుపులోకి తీసుకున్నామని ఎస్.ఐ. పేర్కొన్నారు. పట్టుబడిన 32 క్వింటాళ్ల బియ్యాన్ని, రవాణాకు ఉపయోగించిన బొలెరో వాహనాన్ని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని సంబంధిత అధికారులకు అప్పగించినట్లు ఎస్.ఐ. ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్.ఐ. మాట్లాడుతూ, మండలంలో ఎవరైనా ప్రభుత్వ ఉచిత బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేసినా, తరలించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతామని ఆయన స్పష్టం చేశారు.



## చెట్లు నాటిన నల్లవెల్లి అశోక్

రాజంపేట ఆగస్టు 5 (ప్రజా జ్యోతి) రాజంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం వన మహొూత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు నల్లవెల్లి అశోక్ స్వయంగా చెట్లు నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వామిగా నిలిచారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు మల్లగారి బాలయ్య, సుధాకర్ రెడ్డి, సాయిబాబా, బస్వయ్య, సునీత, నరసవ్వలు పాల్గొన్నారు. అలాగే సీఈఓ వెంకటేశ్వర్లు కూడా కార్యక్రమంలో సచేతనతతో పాల్గొన్నారు. వాతావరణ మార్పులు, పెరుగుతున్న కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క చెట్టైనా నాటి సంరక్షించాలని అధ్యక్షుడు నల్లవెల్లి అశోక్ పిలుపునిచ్చారు. నాటిన మొక్కలు రేపటి తరం శ్వాసగా మారతాయి. పది ఏళ్లలో పచ్చదనం పెరిగితే ఆరోగ్యవంతమైన జీవనవాతావరణం భవిష్యత్ తరాలకు అందించగలం," అని ఆయన అన్నారు. స్థానిక రైతులు, సంఘ సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు పవర్ పాయింట్ ప్రజెంటేషను తిలకించిన నేతలు



కామారెడ్డి ప్రతినిధి జూలై 5. (ప్రజాజ్యోతి) కాళేశ్వరం ప్రాజెక్టు పై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారంపై మంగళవారం మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీశ్ రావు తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన కాళేశ్వరం ప్రాజెక్టు పై పవర్ ప్రజెంటేషన్ పాయింట్ ( పి పి పి) ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలియజేసే విధంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని గంప గోవర్ధన్ పార్టీ ఆఫీస్ లో ఎల్ఈడి స్క్రీన్ పెట్టి జిల్లా ముఖ్యనాయకులు సమక్షంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ విక్షించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్, జుక్కల్, ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు హన్మంత్ షిండే, జాజల సురేందర్, కామారెడ్డి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అద్యక్షులు యంకె ముజీబోద్దీన్, బాన్సువాడ మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ జుబేర్ మరియు కామారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆశా డే ... అవగాహన

రాజంపేట, ఆగస్టు 5 (ప్రజా జ్యోతి) మండల కేంద్రంలోని పిఎస్సీ రాజంపేటలో మంగళవారం ఆశా డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ విజయ మహాలక్ష్మి మాట్లాడుతూ, ఈ నెల (11) - (18) తేదీల్లో 1 సంవత్సరం నుంచి 19 ఏళ్ల లోపు వయస్సు కలిగిన పిల్లలకు నట్టాల నివారణ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రతి పాఠశాలలోని విద్యార్థులకు నిర్బంధంగా నట్టాల నివారణ మాత్రలు ఇవ్వాలని సూచించారు. ఆశా వర్కర్లు, ఆరోగ్య కార్యకర్తలు అందరూ సమన్వయంతో పని చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంగీత, ఆరోగ్య సూపర్వైజర్ మహమ్మద్ మంజూర్, గంగామణి, ఇతర ఆరోగ్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ఆరోగ్య సిబ్బందికి మాత్రల పంపిణీ విధానం, జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

## కాలభైరవ స్వామికి సింధూర పూజలు

రామారెడ్డి ఆగస్టు 05 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలోని ఇసన్నపల్లి-రామారెడ్డి గ్రామాలలో కొలువై ఉన్న శ్రీ కాలభైరవ స్వామి దక్షిణ కాశీగా పిలవబడుతున్న పుణ్యక్షేత్రం, స్వామివారికి మంగళవారం సందర్భంగా పూలమాలలతో అలంకరించి సింధూర పూజలను నిర్వహించారు. తదుపరి భక్తులకు అన్న ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈవో ప్రభు గుప్తా, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, సహాయకులు నాగరాజు, భరత్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.





# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి



## విద్యుత్ సరిగా రావడం లేదని ఆందోళన

బీబీపెట్ మండల్ ప్రజా జ్యోతి ఆగస్టు 5 బీబీపేట మండల కేంద్రంలో గల సబ్ స్టేషన్ లో బీబీపేట్ మండలంలోని రైతులు పంట పొలాలకు వాడుకునే కరెంటు తక్కువగా వస్తుందని కారణం చేత బీబీపెట్ మండలంలో ఉన్న సబ్ స్టేషన్ లో గల అధికారులను ఆశ్రయించడం జరిగింది. అలాగే మనకు మునుపటికంటే 5 గంటల కరెంటు పైనుంచి తక్కువవస్తుంది.అని విద్యుత్ అధికారులు తెలియజేయడం జరిగింది. మనకు లి18 గంటల కరెంటు యధావిధిగా రైతులకు అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుచున్నారు. ఇట్టి కార్యక్రమంలో ప్రజలు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు



రామారెడ్డి ఆగస్టు 05 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలో పలు అంగన్వాడి సెంటర్లలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. వారోత్సవాలలో సందర్భంగా గర్భిణీల కు, బాలింతలకు, తల్లిపాలపై అవగాహన తోపాటు తల్లిపాలు అమృతం లాంటిది అని, అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలు పట్టించడం వలన రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, ప్రతి ఒక్కరూ తప్పకుండా ముర్రుపాలు పుట్టిన శిశువుకు అరగంటలోపు పట్టించాలి అని, తల్లిపాలు తాగడం వల్ల తల్లికి రొమ్ము క్యాన్సర్, గర్భాశైకాన్సర్, గుండె జబ్బులు, దూరమవుతాయి. ఎముకల దృఢత్వం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల సూపర్వైజర్ జ్యోతి, మాట్లాడుతూ తల్లిపాలు అమృతం లాంటిది ప్రతి బిడ్డకు కచ్చితంగా తల్లిపాలు తాగించడం ఆరోగ్యానికి శ్రేష్టమని, ఈ విధంగా చేయడం వలన తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని రోగనిరోధక శక్తి పెంచుకొని దృఢంగా ఉండడం ఆయురారోగ్యాలతో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జ్యోతి, టీచర్లు సుజాత, సృజన, ఆయా సెంటర్ల అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు, గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలు, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## బీబీపేటలో బిజెపి మహా సంస్కార్ అభియాన్

బిబిపేట్ మండల్ ప్రజా జ్యోతి ఆగస్టు 5 బీబీపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఎమ్మెల్యే శ్రీ కాటేపల్లి వెంకటరమణారెడ్డి (%ఎజతీ%) ఆదేశానుసారం మంగళవారం రోజు ఉదయం పోలింగ్ బూత్ సంపర్క్ అభియాన్ కార్యక్రమం బిబిపేట్ మండల కేంద్రం 74 బూత్ లో ప్రోగ్రామ్ చేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం క సాధ్యం కాని హామీలు ఇచ్చి తీరా ఇప్పుడు డబ్బులు లేవనడం సిగ్గుచేటు



అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని భారతీయ జనతా పార్టీ మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన పథకాలను ప్రజలకు వివరించి రాబోయే ఎలక్షన్లలో బిజెపి ప్రభుత్వాన్ని ఎన్నుకుంటే ప్రపంచంలో దేశం ఎలా ముందుకు వెళుతుందో అలా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు సూరు సురేష్, బూత్ అధ్యక్షుడు వడ్నాల లింగం, ప్రసాద్, నారాయణ , నర్సయ్య, ప్రశాంత్, రాములు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలన
## మొక్కలు నాటిన కలెక్టర్

రాజంపేట ఆగస్టు 5 (ప్రజా జ్యోతి) జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ మంగళవారం రాజంపేట మండలంలోని ఆర్గొండ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి, మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని అధికారులకు సూచించారు. ఆహారం తినే ముందు విద్యార్థులు చేతులు శుభ్రంగా కడుక్కోవడం తప్పనిసరి చేసుకోవాలని, ప్రతి రోజు విద్యార్థులు పాఠశాలకు హాజరుకావాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. అనంతరం వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొని పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ప్రతి విద్యార్థి తన తల్లి పేరు మీద మొక్కను నాటి, ప్రతిరోజూ నీరు పోసి సంరక్షించాలని కలెక్టర్ సూచించారు. పిల్లల్లో ప్రకృతి పట్ల ప్రేమ, బాధ్యతా భావం పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ ఆలోచనను తీసుకువచ్చినట్టు తెలిపారు. ఈ



కార్యక్రమంలో డీఈవో రాజు, ఎంఈఓ, తహసిల్దార్ జానకి, ఎంపీడీవో బాలకిషన్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ నులిపురుగు దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

ఎల్లారెడ్డి ఆగస్టు– 5(ప్రజా జ్యోతి) ఈ నెల 11న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవన్ని విజయవంతం చేయాలని మాత్మల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యుడు డాక్టర్ శరత్ కుమార్ అన్నారు. మంగళవారం మాత్తమల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శరత్ కుమార్ అధ్యక్షతన ఏఎన్ఎంఎస్, ఆశ వర్కర్లతో అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ..జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవ న్ని విజయవంతం చేయాలని 1 – 19 సంవత్సరాల పిల్లలందరికీ నులిపురుగుల నిర్మూలన కొరకు అల్బెండజోల్ మాత్రలు వేయాలన్నారు. అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో, సోషల్ వెల్ఫేర్ , బి.సి వెల్ఫేర్ , మైనారిటీ వెల్ఫేర్, కేజీబీవీ, మోడల్ పాఠశాలలు, కళాశాలల్లో ఇంకా హాస్టల్స్ లో మతపరమైన పాఠశాలలు కళాశాలల్లో ఈ అల్బెండజోల్ మాత్రలు వేయాలని సూచించారు. విద్యార్థుల ద్వారా వారి తల్లిదండ్రులకు ఈ సమాచారాన్ని తెలియజేసి, పాఠశాల ప్రార్థన సమయంలో, సమాచారం ఇచ్చి అల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ఏఎన్ఎంఎస్ లు, ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తునూరులో డెంగ్యూ నివారణ చర్యలు

సదాశివనగర్ ఆగస్టు 5 (ప్రజాజ్యోతి) సదాశివనగర్ మండలంలోని ఉత్తునూర్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో డెంగ్యూ నివారణ చర్యలు చేపట్టారు. ఇంతకుముందు డెంగ్యూ బారిన పడిన సంగతి తెలిసిందే. ముందస్తు చర్యలో భాగంగా ఇంటిలోని మరియు పరిసర ప్రాంతాలలో లార్వా, ఫీవర్ సర్వే చేయడం జరిగింది. ఇంటిలోని తొట్టెలలో లార్వాదశలను గుర్తించి తొలగించారు. పరిసర ప్రాంతాల్లో లార్వా సర్వే చేసి థీమోఫాస్ ద్రావణంలో లార్వదర్శనం నశింప చేయడం జరిగింది. పెద్ద దోమలను ప్రేరేపితం చేసే మిశ్రమము ప్రతి ఇంటిలో స్ప్రే చేయడం జరిగింది. జ్వరం ఉన్నవారికి రక్త నమూనాలు సేకరించారు. సామాన్య రుగ్మతలు ఉన్నవారికి ప్రాథమిక చికిత్స చేయడం జరిగింది. సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు . ఎటువంటి భయభ్రాంతులకు గురి కాకుండా తక్షణమే చికిత్స చేసుకోవడం ద్వారా ఈ వ్యాధి నుంచి బయటపడచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ గోవిందరెడ్డి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జి.ఠాగూర్, భాగ్య ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శి రాహుల్ గౌడ్ పాల్గొన్నారు.




## ఏఎంసీ అభివృద్ధికి రూ.2,34 కోట్లు మంజూరు
### ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన ఏఎంసీ చైర్పర్సన్

ఎల్లారెడ్డి ఆగస్టు– 5(ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధి కోసం రూ.2.34 కోట్ల నిధులు మంజూరయ్యాయని మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ఒక్కరు జారీ చేసిందని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ సిబ్బంది తెలిపారు. గత 30 సంవత్సరాలుగా ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీలో మౌలిక సదుపాయాలు లేక రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ అంశాన్ని గమనించిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రైతుల సూచనలతో స్పందించి నాగిరెడ్డిపేట, లింగంపేట, ఎల్లారెడ్డి మండలాల రైతుల అవసరాలను ప్రస్తుత వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రజిత వెంకటరెడ్డి నివేదిక అందించాలని ఆదేశించారు. వారు అందించిన నివేదికను ఎమ్మెల్యే స్వయంగా ప్రభుత్వానికి నివేదించారు. రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర రావుతో మాట్లాడి సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ నిధుల మంజూరుకు కృషి చేశారు. రైతుల భవిష్యత్తును మెరుగుపరచాలనే సంకల్పంతో పనిచేస్తున్న ఎమ్మెల్యే మదన్ మోహన్ కు స్థానిక రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ అభివృద్ధితో రైతులకు మేలైన సదుపాయాలు, సౌకర్యాలు అందనున్నాయి. ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీకి రూ. 2.34 కోట్లు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేసి జీవో జారీకి కృషిచేసిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మంగళవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రజిత వెంకటరామిరెడ్డి విలేకరుల సమావేశంలో కృతజ్ఞతలు తెలిపారు.

## పంటను కాపాడుకునే ప్రయత్నంలో రైతు మృతి

బిక్కనూరు ఆగస్టు 5( ప్రజా జ్యోతి) మండలంలోని లక్ష్మీదేవిని పల్లి గ్రామానికి చెందిన దోమకొండ బాలయ్య వేసిన పంటకు సకాలంలో వర్షాలు కురువకపోవడంతో, నీరు అందకపోవడం వల్ల వ్యవసాయ భావి వద్ద ఉన్న మోటార్ కూడా పనిచేయకపోవడంతో బావిలోకి దిగి పైకి తీసేందుకు ప్రయత్నించగా ప్రమాదవసత్తు నీటిలో పడి అక్కడికక్కడే మృతి చెందాడు.పంటను కాపాడుకోవాలన్న ప్రయత్నంలో ప్రాణాలను వదిలాడు.అదే విధంగా మండలంలోని రామేశ్వర్ పల్లి, తిప్పాపూర్ ,మల్లుపల్లి, ఇస్సన్నపల్లి వర్షాబావ పరిస్థితులు లేకపోవడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు.పంటపై పెట్టిన పెట్టుబడి కూడా నష్టపోతున్నామని వాపోయారు.

## బీడీ కార్మికుల గోసలు

**భిక్కనూరు ఆగస్టు 5 (ప్రజా జ్యోతి) మండల కేంద్రంలో నీ బీడీ కార్మికులు గా గత 15 ఏళ్ల నుండి జీవనం కొనసాగిస్తున్నామని ,గతం లో నెలకు 25 రోజుల పని ఉండేదని ,ప్రస్తుతం పది రోజులు మాత్రమే పని ఉంటుందని, నెలకు 5000 వేతనంతో కుటుంబ భారం కష్టంగా మారిందని, ప్రభుత్వం బీడీ ప్యాకింగ్ కార్మికుల పట్ల దయచూపి, బీడీ కార్మికులకు ఇచ్చే జీవన భృతిని ,ప్యాకింగ్ కార్మికులకు కూడా చెల్లించాలని ప్యాకింగ్ కార్మికులు శ్రీను, స్వామి తెలిపారు**




# బ్యాంకు వద్ద మెట్లు లేక ఖాతాదారుల అవస్థలు




నాగిరెడ్డిపేట్,ఆగష్టు5(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని కో -ఆపరేటివ్ బ్యాంకులోకి వెళ్లేందుకు మెట్లు లేకపోవడంతో ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న జాతీయ రహదారి 765-డీ పనులలో భాగంగా బ్యాంకు వద్ద ఉన్న మెట్లను రహదారి విస్తరణలో భాగంగా అధికారులు వాటిని తొలిగించారు.దింతో భవన యజమానికి మెట్లను నిర్మించాలని బ్యాంకు మేనేజర్ తెలుపడంతో కొంత సమయం పడుతుందని అప్పటివరకు తాత్కాలికంగా ఇసుక సంచులతో మెట్లను ఏర్పాటు చేసారు.కాగా మంగళవారం నాగిరెడ్డిపేట్ మండలంలోని బంజారా గ్రామానికి చెందిన ఖాతాదారుడు పోతుల మల్లయ్య బ్యాంకు పని నిమిత్తం బ్యాంకుకు వెళ్లగా అక్కడ ఏర్పాటు చేసిన ఇసుక మెట్లను ఎక్కే క్రమంలో జారీ కింద పడడంతో వృద్ధుడికి దెబ్బలు తగిలాయాని,రోజు బ్యాంకుకు చాలా మంది ఖాతాదారులు వస్తుంటారని,భవనంలోకి వచ్చేందుకు నానవస్థలు పడుతున్నామని ఖాతాదారులు వాపోయారు.ఉన్నతాధికారులు స్పందించి ఈ బ్యాంకును సహకార స్వంత భవనంలోకి తరలించి సేవలందించాలని ఖాతాదారులు కోరుతున్నారు.



## నీటి శుద్ధి యంత్రం అందజేత

మాక్లూర్ ఆగస్టు 5 (ప్రజాక్షేత్రం ) సమాజ సేవా దృక్పతంలో భాగంగా తమ బ్యాంకు పరిధిలో పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఐడిబిఐ బ్యాంకు హైదరాబాద్ రీజయన్ మేనేజర్ దేవునిపల్లి వెంకటేష్ అన్నారు. గొట్టుముక్కల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిజామాబాద్ బ్యాంకు ఆధ్వర్యంలో విద్యార్థులకు మంగళవారం నీటి శుద్ధి యంత్రం వితరణ చేశారు. ఈ సందర్బంగా స్థానిక బ్యాంకు సిబ్బంది, ఉపాధ్యాయులతో తో కలిసి యంత్రాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులనుద్దేదించి మాట్లాడరు. పిల్లలకు మౌలిక వసతులు కల్పించినప్పుడే మంచి ఫలితాలు వస్తాయన్నారు. కష్టపడి చదివి భవిష్యత్ లో మంచి స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. సేవా దృక్పతం కూడా అలవరుచుకున్నప్పుడే జీవిత విలువలు శాశ్వతంగా స్థిరత్వాన్ని సంపాదిస్తుందని గుర్తుచేశారు. మేనేజర్ శంకర్, శ్రీధర్, ప్రధానోపాధ్యాయులు రఘు పాల్గొన్నారు.

## వీడియో ప్రజెంటేషన్‌కు బిఆర్ఎస్ నాయకులు



సిరికొండ ఆగస్టు 5 (ప్రజా జ్యోతి) హైదరాబాదులో కాళేశ్వరం వీడియో ప్రజెంటేషన్ చేస్తున్న మాజీ మంత్రి హరీష్ రావు ప్రసంగ కార్యక్రమానికి, సిరికొండ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం నిజామాబాద్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి తరలి వెళ్లారు. రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, సిరికొండ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నారా బోయిన శ్రీనివాస్, మండల సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షుడు పోడెద్ల రమేష్, తూంపల్లి సొసైటీ చైర్మన్ అబ్బాస్, సిరికొండ గ్రామ శాఖ అధ్యక్షుడు దువ్వూరు సంతోష్ రెడ్డి, గడ్కోల్ భూషణ్ రెడ్డి, రావుట్ల జంగిలోడి తాండ మాజీ సర్పంచులు, హుస్సేన్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు నర్సారెడ్డి, రామడ్గు గ్రామ శాఖ అధ్యక్షుడు మహేందర్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రావుట్ల చెరువులో పడ్డ బర్ల కాపరి మృతి

సిరికొండ ఆగస్టు 5( ప్రజా జ్యోతి) రావుట్ల చెరువులో పడి బర్ల కాపరి ఈత రాక మృతి. సిరికొండ ఎస్సై జె రామకృష్ణ అందించిన వివరాల ప్రకారం సిరికొండ మండలం రావుట్ల గ్రామానికి చెందిన జాగర్ల నరహరి 43సం" ఆదివారం రోజున బర్ల కాపరి పనికి ఊర చెరువు వైపు బర్లు మేపడానికి వెళ్లి, స్నానం చేయడానికి బట్టలు పక్కనపెట్టి చెరువులో స్నానానికి దిగగా, అతనికి ఈత రాకపోవడం వల్ల చెరువులో మునిగి మరణించాడని మృతుని భార్య లహరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రామకృష్ణ తెలిపారు.



## ప్రభుత్వ వైఖరితో పల్లెల్లో అభివృద్ధి కుంటుపడింది .. పల్లె గంగారెడ్డి

ఎడపల్లి ఆగస్ట్ 05 (ప్రజాజ్యోతి) రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి కారణంగా గ్రామాలకు నిదుల కొరత ఏర్పడిందని, దీంతో పల్లెల్లో అభివృద్ధి కుంటుపడిందని జాతీయ పసుపు బోర్డు జిల్లా అధ్యక్షులు పల్లె గంగారెడ్డి అన్నారు. మంగళవారం ఎడపల్లి మండలంలోని దర్మారం, ఎడపల్లి గ్రామాలలో ఎంపినిదులతో చేపట్టబోయే పలు అభివృద్ధి పనులకు బిజేపి బోధన్ నియోజక వర్గం నాయకులు మేడపాటి ప్రకాష్ రెడ్డి , వడ్డీ మోహన్ రెడ్డిలతో కలిసి ఆయన భూమి పూజ చేశారు. ఎడపల్లి మండల కేంద్రంలో గంగమ్మ ఆలయానికి ప్రహరీ గోడ నిర్మాణం, రజక సంఘ కమిటీ హల్ కు, దర్మారం గ్రామంలో ఎస్సి కమ్యునిటి హాల్ నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాలలో స్తానిక సంస్థల ఎన్నికలను నిర్వహించడంలో ప్రభుత్వం విఫలమైందని, దీంతో కేంద్రం నుండి రావలసిన నిదులు గ్రామాలకు రాక అభివృద్ధి ఆగిపోయిందని , సమస్యలకు గ్రామాలు నిలయంగా మారాయని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో భాజపా సీనియర్ నాయకులు కందగట్ల రాం చందర్, అసెంబ్లీ కన్వీనర్ కూరెళ్ళ శ్రీధర్,ఎడపల్లి మండల పార్టీ అధ్యక్షులు కోలా ఇంద్రకరణ్,బోధన్ పట్టణ అధ్యక్షులు పసులోటి గోపి కిషన్,నవీపేట్ మండల అధ్యక్షుడు సరిన్, నాయకులు మల్లెపూల శ్రీనివాస్,లక్ష్మణ్ గౌడ్, గెంటె శ్రీనివాస్,సురేష్, ప్రేమ్,సాయి,ప్రవీణ్,కోటి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ ఉద్యమానికి మద్దతివ్వండి

ఎడపల్లి ఆగస్ట్ 05(ప్రజాజ్యోతి). నిజాం షుగర్ ఫ్యాక్టరి పునరుద్దరణ ఉద్యమానికి మద్దత్తు ఇవ్వాలని నిజాం షుగర్స్ ఫ్యాక్టరీ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగకు మంగళవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా పేరెత్తగానే పసుపుతో పాటు ప్రసిద్ధి చెందిన పంట చెరకు అని కాబట్టే జిల్లాలోని బోధన్‌లో అతిపెద్ద చక్కెర కర్మాగారం వెలిసిందని అన్నారు. ఐతే కర్మాగారం మూతపడి ఏళ్లు గడవవస్తున్న చెరకు సాగు పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని అన్నారు. కర్మాగారాన్ని తెరిపిస్తామన్న అంశం ఇన్నాళ్లూ రాజకీయ హామీగా మిగిలిపోగా పునరుద్ధరిస్తామన్న కొత్త ప్రభుత్వ ప్రకటనతో రైతులు, కార్మికుల్లో ఆశలు చిగురించాయని అన్నారు. పరిశ్రమను తిరిగి తెరిపించేందుకు అవసరమైన సిఫార్సుల కోసం ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రభుత్వం కమిటీ వేసింది. సాధ్యాఅసాధ్యాలు, పరిశ్రమలో ప్రస్తుత పరిస్థితులు, అయ్యే వ్యయం, తీర్చాల్సిన అప్పులు.. ఇలా అన్నింటిపై కమిటీ అధ్యయనం చేసి రెండు నెలల్లోగా కమిటీ తన నివేదిక ఇవ్వాల్సి ఉండగా ఇంకా కాలయాపన జరుగుతుందని అన్నారు. ఈ నేపథ్యంలో ఫ్యాక్టరీ పరిశ్రమ తిరిగి తెరుచుకుంటే బోధన్ ప్రాంతం పూర్వ వైభవం సంతరించుకుంటుందని అన్నారు. ఇందుకు మందకృష్ణ మాదిగ సానుకూలంగా స్పందించి భరోసా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.జె.పి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడ్లూరి శ్రీనివాస్, గోసంగి రాష్ట్ర అధ్యక్షులు గంధం రాజేష్,కార్మిక సంఘం నాయకులు నాగుల రవిశంకర్ గౌడ్, ఎం. శ్రీనివాస్ లు పాల్గొన్నారు.





## ఎమ్మార్పీఎస్ సన్నాహక సభకు మండల నాయకులు

నాగిరెడ్డిపేట్,ఆగష్టు5(ప్రజాజ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్రంలో మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకులతో మంగళవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాగిరెడ్డిపేట మండలం నుండి ఎమ్మార్పీఎస్ వికలాంగుల నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ వికలాంగుల జీవనాభృతి 6 వేలు,వృద్ధుల.వింతతువల చేయూత 4 వేలు,త్రివ వైకల్య కలిగినవారికి 15 వేలకు పెంచాలని డిమాండ్ చేస్తూ సన్నాహక కార్యక్రమం నిర్వహించారు .రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలహామీలో భాగంగా పెన్షన్ లను పెంచి లబ్ధిదారుకు అందజేయాలనీ డిమాండ్ చేసారు. వికలాంగుల,వితంతువుల వృద్ధుల జీవన అభివృద్ధి కొరకు ఈనెల 13న హైదరాబాదులో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మహా గర్జన నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండలం అధ్యక్షులు తొంట సాయిలు మాదిగ,ఉపాధ్యక్షులు కర్రె బాగాని దావీదు, కుంటోళ్ల రాజు, ప్రధాన కార్యదర్శి సాయిలు,పెంటయ్య మిద్దింటి సామెల్,సామయ్య,మాసగల్ల ఉషయ్య,తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ వర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ గా ఆచార్య సిహెచ్ ఆరతి నియామకం



సిరికొండ ఆగస్టు 5 (ప్రజా జ్యోతి) తెలంగాణ వర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ గా కంప్యూటర్ సైన్స్ ప్రొఫెసర్ సిహెచ్ ఆరతిని మంగళవారం నియమిస్తూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి యాదగిరి రావు ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం యాదగిరి నియామకపు ఉత్తర్వులు అందించారు. అనంతరం రిజిస్ట్రార్ మాట్లాడుతూ గతంలో ప్రొఫెసర్ ఆరతి విశ్వవిద్యాలయంలో అనేక అడ్మినిస్ట్రేటివ్ మరియు అకాడమిక్ పదవులను సమర్థవంతంగా, నిజాయితీగా నిర్వహించి అధికారుల మన్ననలు పొందినారని తెలిపారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ సిహెచ్ ఆరతి మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా ప్రారంభమైన తెలంగాణ విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల అభివృద్ధికి, బోధన బోధనేతర సిబ్బందిని అధికారులను సమన్వయ పరుచుకుంటూ అంకితభావంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు.తన మీద నమ్మకంతో నియామకపు ఉత్తర్వులు అందించిన వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టీ.యాదగిరిరావుకు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరి కి కృతజ్ఞతలు తెలిపారు.




## వీడియో ప్రజెంటేషన్‌కు ఇందల్వాయి  బిఆర్ఎస్ నాయకులు

ఇందల్వాయి మండల ప్రజా జ్యోతి న్యూస్ఆగస్టు 5 హైదరాబాదులో కాళేశ్వరం వీడియో ప్రజెంటేషన్ చేస్తున్న మాజీ మంత్రి హరీష్ రావు ప్రసంగ కార్యక్రమానికి, ఇందల్వాయి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం నిజామాబాద్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి తరలి వెళ్లారు. రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, ఇందల్వాయి మండల బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు పాశంకుమార్  మండల అధ్యక్షులు సిలువరిదాస్  సీనియర్ నాయకుడు అరటి రఘు  శెట్టి బిరీష్  ఇందల్వాయి  గ్రామ శాఖ అధ్యక్షుడు తొగరి కాశీరాం ఎంపీటీసీ సుధాకర్, నర్సారెడ్డి

## గ్రంథాలయ నిర్మాణ పనుల పరిశీలన



రెంజల్, ఆగష్టు 05(ప్రజాజ్యోతి):  రెంజల్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రంథాలయా నిర్మాణ పనులను మంగళవారం నిజామాబాద్ జిల్లా గ్రంథాలయా చైర్మన్ అంతిరెడ్డి  రాజిరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు . ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయాసంస్థల చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి మాట్లాడుతూ  గ్రంథాలయ నిర్మాణంలొ మిగిలిన పనులను తొందరగా  పూర్తి చేసి త్వరలో జిల్లా గ్రంథాలయ సంస్థలకు స్వాధీన పరచాలని  అధికారులకు  కాంట్రాక్టర్ లకు ఆదేశించారు.  ఎమ్మెల్యే పొ ద్దుటూరి సుదర్శన్ రెడ్డి  ఆదేశాల మేరకు త్వరలో ప్రారంభించి స్థానిక పాఠకులకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో  మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోబిన్ ఖాన్,  సాయిబాబా గౌడ్,  వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కురుమ శ్రీను, మాజీ సర్పంచ్ జావిద్,  సురేష్ పటేల్,   సాయిలు,  రవి,  ఆసాని అనిల్, సాయ గౌడ్  సంపత్ కుమార్, సిబ్బంది సాయిలు, తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్



రెంజల్, ఆగష్టు 05(ప్రజాజ్యోతి ): రెంజెల్ మండల కేంద్రంలో సోమవారం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వచ్చిన చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వచ్చిన చెక్కులను లబ్ధి దారులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి లబ్ధిదారుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జావిదోద్దీన్, సాయిబాబా గౌడ్, ధనుంజయ్, సాయగౌడ్,రవి,అనిల్ తదితరులు పాల్గొన్నారు..

## ధర్మారంలో చైన్ స్నాచర్ హల్చల్

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం ధర్మారం గ్రామంలో చైన్ స్నాచర్ హల్చల్ చేశాడు.గ్రామానికి చెందిన నిరడి పెద్దోళ్ల సాయమ్మ అనే మహిళ ఎడపల్లి గ్రామంలోని సంతకు వెళ్లి కూరగాయలు కొనుగోలు చేసి తిరిగి ఆటో లో తన స్వగ్రామానికి బయలుదేరింది.ఆమె మెడలో ఉన్న బంగారు గొలుసును గమనించిన చైన్ స్నాచర్ ఆటో వెనుకలే వెళ్ళి ధర్మారం గ్రామంలో దిగగానే ఎవరు చూడని సమయంలో మహిళ మెడలోంచి రెండు తులల మూడు గ్రాముల బంగారు చైన్ ను అపహరించి పారిపోయాడు. దాంతో మహిళా లబోదిబోమంటూ ఎడపల్లి పోలీసులను ఆశ్రయించింది. దాంతో ఎడపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

# కుర్నాపల్లిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

ఎడపల్లి ఆగస్ట్ 05 (ప్రజాజ్యోతి) నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం కుర్నాపల్లి గ్రామంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం ఆకస్మిక తనిఖీలు జరిపారు. స్థానికంగా గల పల్లె దవాఖానాను, సహకార సంఘం ఎరువుల గోడౌన్ ను సందర్శించారు. ముందుగా పల్లె దవాఖానాను కలెక్టర్ తనిఖీ చేసి, నిర్వహణ తీరును పరిశీలించారు. సిబ్బంది హాజరు, అవుట్ పేషంట్ల రిజిస్టర్లను తనిఖీ చేశారు. టీ.బీ ముక్త్ భారత్ అభియాన్ అమలుతో పాటు సీజనల్ వ్యాధుల నియంత్రణకు చేపడుతున్న చర్యల గురించి ఆరా తీశారు. గ్రామంలో ఇతర ప్రాంతం నుండి వచ్చిన ఒకరికి డెంగ్యూ వచ్చిందని ఆరోగ్య కార్యకర్త శైలజ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దీంతో దోమల నియంత్రణ కోసం చేపడుతున్న చర్యల గురించి సమీక్షించిన సందర్భంగా, స్ప్రే, ఫాగింగ్ చేయించడం లేదని వెల్లడి కావడంతో గ్రామ కార్యదర్శి సురేష్ పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గడిచిన నెలన్నర రోజుల నుండి పదేపదే చెబుతున్నప్పటికీ, ఇంతవరకు స్ప్రే ఎందుకు చేయించలేదని నిలదీశారు. అక్కడినుండే జిల్లా పంచాయతీ అధికారికి ఫోన్ చేసి, అన్ని జీ.పీలలో పక్కాగా ఫాగింగ్ జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఆదేశించారు. ఒక్కో గ్రామం వారీగా పరిశీలన జరిపించి, నివేదిక సమర్పించాలని సూచించారు. ప్రతి పక్షం రోజులకు ఒకసారి తప్పనిసరిగా అన్ని నివాస ప్రదేశాలలో ఫాగింగ్ చేయించాలని, ఫ్రైడే – డ్రైడే పక్కాగా అమలయ్యేలా చూడాలని గ్రామ కార్యదర్శిని ఆదేశించారు. ప్రజల ఆరోగ్యాల పరిరక్షణ విషయంలో అలసత్వానికి తావు లేకుండా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరీలు పొందిన లబ్దిదారులు అందరూ ఇంటి నిర్మాణం చేపట్టేలా పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. ఆర్థిక స్థోమత లేని లబ్దిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వారా లక్ష రూపాయల వరకు రుణ సదుపాయం కల్పిస్తున్నామని, రాష్ట్రంలోనే అత్యధికంగా నిజామాబాద్ జిల్లాలో ఇందిరమ్మ లబ్దిదారులకు ఇప్పటికే రూ. 30 కోట్ల పైచిలుకు రుణ సదుపాయం అందించడం జరిగిందని కలెక్టర్ వివరించారు. ఇంకనూ అవసరం అయిన వారికి రుణ వసతి సమకూర్చేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయం అందిస్తుండగా, ఉచిత ఇసుకను సమకూరుస్తున్నామని గుర్తు చేశారు. అయినప్పటికీ లబ్దిదారులు ఎవరైనా ఇంటి నిర్మాణం చేపట్టేందుకు ముందుకు రాకపోతే, అలాంటి వారి నుండి రాతపూర్వకంగా లేఖలు తీసుకుని లబ్దిదారుల జాబితా నుండి పేర్లను తొలగించాలని, వారి స్థానంలో అర్హత కలిగిన ఇతరులకు ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నూటికి నూరు శాతం ఇందిరమ్మ ఇళ్ళ పనులు ప్రారంభం అయ్యేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరుపుతూ, ఇంటి నిర్మాణం చేపట్టేలా లబ్దిదారులను ప్రోత్సహించాలని సూచించారు. ఇప్పటికే నిర్మాణం పూర్తయిన రెండు పడక గదుల ఇళ్ళను అర్హులైన వారికి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎంపీడీఓ ఆఫీసులో ప్రజాపాలన సేవా కేంద్రం కొనసాగుతున్న విషయం ప్రజలందరికి తెలిసేలా కార్యాలయం వద్ద ఫ్లెక్సిని ఏర్పాటు చేయించాలని సూచించారు. కాగా, ఎరువుల గోడౌన్ ను తనిఖీ చేసిన కలెక్టర్, ఎరువుల నిల్వలను పరిశీలించారు. అక్కడికి వచ్చిన స్థానిక రైతులను పలుకరించి, ఎరువులు సరిపడా అందుతున్నాయా అని ఆరా తీశారు. ఎరువుల పంపిణీ సంతృప్తికరంగా ఉందని, తమ అవసరాలకు అనుగుణంగా అందుబాటులో ఉన్నాయని రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విషయమై కలెక్టర్ స్పందిస్తూ, జిల్లాలో ఇప్పుడు కూడా 11 వేల మెట్రిక్ టన్నుల వరకు ఎరువుల నిల్వలు మిగిలి ఉండగానే, కొత్తగా ఎరువుల స్టాక్ తెప్పించుకోవడం జరుగుతోందని అన్నారు. అన్ని ప్రాంతాలలో ఎరువులు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకున్న ఫలితంగా ఎక్కడ కూడా కొరత ఏర్పడలేదని, రైతులు కూడా ఒకేసారి కాకుండా తమ అవసరాలకు అనుగుణంగా ఎరువులను తీసుకువెళ్లాలని కలెక్టర్ సూచించారు. ఈ వానాకాలం సీజన్ పంటకు సంబంధించి ఇప్పటికే రెండు దఫాలుగా ఎరువుల వాడకం పూర్తయ్యిందని, చివరిదైన మూడవ దఫా వినియోగం సజావుగా సాగుతోందని గుర్తు చేశారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ దత్తాత్రేయ, ప్రాథమిక సహకార సంఘం సెక్రటరీ రాజారాం, గ్రామస్థులు గాంధారి హనుమంత్ రెడ్డి, పరిగే సుమన్, కట్నపల్లి రాజాగౌడ్, కృష్ణ రెడ్డి, గంగాధర్,సంజయ్, ఎజాస్, రమేష్, అల్తాఫ్, తదితరులు ఉన్నారు.



